క్లుప్తంగా

సన్మానం



పర్వతగిరి : స్థానిక ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జి.వెంకన్నను చౌటపల్లి సొసైటీ మాజీ చైర్మన్ గంధం బాలరాజు ఆధ్వర్యంలో గురువారం శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్, నాయకులు నర్సింహ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

వర్ధన్నపేట : పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మాట్లాడారు. ఎన్నికల హామీలను అమలు చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాటకు కట్టుబడే ఏకైక పార్టీగా కాంగ్రెస్‌ను కీర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు అఫ్సర్, మరుపట్ల సాయికుమార్, సమ్మెట సుధీర్, పోశాల వెంకన్న, రవీందర్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, బుచ్చిమల్లు, కట్ట వెంకటయ్య, కుమార్, ప్రశాంత్, బండారి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

డీజేఎస్ఎస్ మండల అధ్యక్షుడిగా బాబు



రాయపర్తి : దళిత జన సంక్షేమ సంఘం (డీజేఎస్ఎస్) మండల అధ్యక్షుడిగా మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన మేడ బాబును నియమించారు. ఈ మేరకు మేడ బాబుకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబు గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడ బాబు మాట్లాడారు. దళితుల సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు.

రేపు సర్వసభ్య సమావేశం

పర్వతగిరి : రేపు (శనివారం) మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లూనావత్ కమల పంతులు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హాజరవుతారని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

సినీ హీరో గోపీచంద్ రాక

రాయపర్తి : ఈనెల 2న సినీ హీరో గోపీచంద్ వరంగల్‌కు రానున్నట్టు గోపీచంద్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు భూక్య అనిల్‌నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హనుమకొండలోని ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న భీమా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు గోపీచంద్ హాజరౌతారని చెప్పారు. ఉచిత పాస్‌ల కోసం సెల్ నంబర్ 9704873723ను సంప్రదించాలని కోరారు.

సేవాలాల్..

రాయపర్తి : ఈనెల 2న పాలకుర్తి మండలంలో సేవాలాల్ జయంతి నిర్వహించనున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి నిర్వహిస్తామని తెలిపారు. బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అనుబంధ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, నాయకులు మూనావత్ రవి, భూక్య కమల్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి

చెన్నారావుపేట : అర్హులందరికీ ఎమ్మెల్సీ ఓటు కల్పించాలని పీఆర్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా కొందరి పేర్లకు ప్రభుత్వం ఆమోదం తెలుపలేదన్నారు. దరఖాస్తు చేసిన తర్వాత వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నంబర్ డిస్‌ప్లే కావడం లేదని చెప్పారు. సమస్యను త్వరగా పరిష్కరించి అర్హుల పేర్లతో ఓటరు జాబితాను అధికారులు ఆమోదించాలని కోరారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ అభినందనీయం

నర్సంపేట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం అభినందనీయమని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీ ఇచ్చిన మేరకు సీఎం రేవంత్‌రెడ్డి 11064 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడం హర్షణీయమన్నారు. సీఎంకు, విద్యాశాఖ కార్యదర్శి వెంకటేశంకు డైరెక్టర్ దేవసేనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంత్, వినయ్, ప్రమోద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత

నల్లబెల్లి : పౌర హక్కుల పరిరక్షణను సామాజిక బాధ్యతగా తహసీల్దార్ రాజేశ్ అభివర్ణించారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొండాపూర్‌లో గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజలందరూ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి, ఇతర కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపర్చితే చట్టం ప్రకారం శిక్షపడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ కూచన ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి రజిత, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని నల్లబెల్లిలో నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రంజిత్‌కుమార్ మాట్లాడారు. సమాజంలోని ప్రతీఒక్కరికీ జీవించే హక్కు ఉందన్నారు. దళితులను దూషించినా, అవమానించినా రాజ్యాంగం ప్రకారం నేరస్తులుగా పరిగిణించబడతారని చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ



నల్లబెల్లి : మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేశ్

విజిలెన్స్ సభ్యుడు బిర్రు మహేందర్, ఎంపీటీసీ జ్యోతి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు

గీసుకొండ : మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎవరూ భంగం కలిగించవద్దని చెప్పారు. హక్కులను కాలరాస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్సై వెంకన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళ్యాణి, ఆర్‌ఐ సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్



గీసుకొండలో..

బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఉండాలి



కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధికారులు, విద్యార్థులు

నర్సంపేట : సమాజంలోని ప్రతీఒక్కరికి బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఉండాలని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్థానిక కెనరా బ్యాంకును గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించేలా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలపై చైతన్యవంతం కావాలని సూచించారు. తద్వారానే బ్యాంకుల సేవలను వినియోగించుకోగలరని చెప్పారు. అనంతరం కెనరా బ్యాంకు ఆఫీసర్ శివాజీ మాట్లాడారు. బ్రాంచి నిర్వహణ తీరు, ప్రొడక్ట్‌లు, ఇతర సేవలపై వివరించారు. ఫీల్డ్ ఆఫీసర్ నివేదిత మాట్లాడుతూ వివిధ రుణ సదుపాయాలు, బీమా పథకాలు, ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించారు. లీడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ లిటరసీ కోఆర్డినేటర్ భాస్కరాచారి ఆర్థిక అక్షరాస్యత, భద్రత, ఆన్‌లైన్ మోసాలపై వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్, అధ్యాపకులు అనిల్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్‌కు బాటలు

వర్ధన్నపేట : చదువుతోనే బంగారు భవిష్యత్‌కు బాటలు పడతాయని ప్రముఖ సామాజిక కార్యకర్త బంక మాణిక్యరావు తెలిపారు. పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ సూకల్, జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ వస్కుల రాజు అధ్యక్షతన 'విద్యా నైపుణ్యం, సామాజిక అంశాలు'పై గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సులో మాణిక్యరావు మాట్లాడారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా విద్యలో నైపుణ్యం అలవడుతుందని చెప్పారు. ప్రణాళిక ప్రకారం చదువుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, హతీరామ్, శివాజీ, వికాస్, ప్రసాద్, చంద్రశేఖర్, వరప్రసాద్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న మాణిక్యరావు

మద్దిమేడారంలో ఘనంగా 'తిరుగువారం'



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

నల్లబెల్లి : మండలంలోని నాగరాజుపల్లి మద్దిమేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు పూజారులు గురువారం తిరుగువారం పండుగను ఘనంగా నిర్వహించారు. సమ్మక్క-సారలమ్మ గద్దెలతోపాటు గాంధీనగర్‌లోని ఆలయాలను పూజారులు అలికి ముగ్గులు వేశారు. వనదేవతలకు పూజారులు దురిశెట్టి సమ్మయ్య, సమ్మక్క, నాగరాజు, హరికృష్ణ, ధర్మపురి సువర్ణ ప్రత్యేక పూజలు చేశారు. దూపదీపాలతో పూజించి యాటలను జడిత పట్టి నైవేద్యం సమర్పించారు. అనంతరం నాగరాజుపల్లి మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, ఆలయ కమిటీ చైర్మన్ గాదె సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

గీసుకొండ : రానున్న వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కృష్ణవేణి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో పైప్‌లైన్ లీకేజీలకు, చెడిపోయిన బోర్లు, బోరు బావుల మోటర్లకు మరమ్మతులు చేయించాలని చెప్పారు. పైప్‌లైన్ల పొడగింపు, మోటర్ల కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీటీసీలు వీరారావు, భిక్షపతి, కోఆప్షన్ సభ్యులు రహీం, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, ఏఈలు వెంకటేశ్, హిమకరణ్, ప్రత్యేక అధికారులు డాక్టర్ వడ్డేపల్లి రమేశ్, విజయలక్ష్మి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణవేణి

సదరం శిబిరంలో నిర్ధారణ పరీక్షలు



దివ్యాంగుల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న వైద్యులు

వర్ధన్నపేట : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం నిర్వహించిన సదరం క్యాంప్‌లో జిల్లావ్యాప్తంగా 160 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకోగా 135 మంది హాజరై నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. అర్హులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం నుంచి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పెన్షన్ విభాగం అధికారులు తెలిపారు. శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ చందు నాయక్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి, వేణు, డాక్టర్ సారంగపాణి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహస్వామి, సదరం అధికారులు కుమార్, శైలజ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పంట కాల్వల పూడికతీత



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని కోపాకుల చెరువు ఆయకట్టు పంట కాల్వల పూడికతీత పనులను లోడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నుల రాంరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లోని చెరువు కట్టలపై జంగిల్ కటింగ్ తోపాటు పంట పొలాలకు సాగు నీరు అందించే కాల్వలను శుభ్రం చేయిస్తున్నట్టు తెలిపారు. 20 గ్రామ పంచాయతీల్లో పనులు చేపడుతున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బాసాని ఆర్లారెడ్డి, కోట నగేశ్, సారయ్య, కుసుమ సురేశ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న రమేశ్, నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం గ్రామ శివారులోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేశ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక నిధులతో పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి, నాయకులు మాందాటి కుమారస్వామి, పురం రాంబాబు, దూడయ్య, కమలాకర్ పాల్గొన్నారు.

పూరిగుడిసె దగ్ధం

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన మేకల రాజుకు సంబంధించిన పూరి గుడిసె బుధవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దగ్ధమైంది. కుటుంబ సభ్యులు గమనించి డయల్ 100కు సమాచారం అందించగా ఎస్సై జక్కుల పరమేశ్ సిబ్బందితో వెళ్లి నీటితో మంటలు ఆర్పివేశారు. తనకు ప్రభుత్వం సాయం అందించి ఆదుకోవాలని రాజు కోరాడు.

రోడ్డు ప్రమాదంలో రైతుకు గాయాలు

వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలకు చెందిన రైతు చేవల్ల బీరప్ప తన ఎడ్లబండిపై వెళ్తుండగా వరంగల్ దిశగా ప్రయాణిస్తున్న డీసీఎం వ్యాన్ వెనుక నుంచి గురువారం ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బీరప్పకు, ఎడ్లకు గాయాలవగా బండి ధ్వంసమైంది. బీరప్పను స్థానికులు వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.

పశువులకు వ్యాక్సినేషన్



నర్సంపేట రూరల్ : పట్టణంలోని ఆకులతండాలో పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలకు పశుమిత్ర పుష్పలత షీప్ పాక్స్ వ్యాక్సిన్ వేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు.

నివాళి



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలలలోని రాజుపేటకు చెందిన తండ హరికృష్ణ అనారోగ్యంతో గురువారం మృతి చెందగా అతడి మృతదేహానికి గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. హరికృష్ణ మృతి బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మద్దెల సాంబయ్య, కక్కెర్ల యాదగిరి, గొల్లపెల్లి సురేశ్, తడుక శ్రీనివాస్, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. అనంతరం ఒక్కటిన్నర క్వింటాళ్ల బియ్యం సాయంగా అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, నాయకులు బీరం వెంకట్‌రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, చిర్ర మల్లయ్య, తుమ్మ భూపాల్‌రెడ్డి, పైడిపెల్లి భీమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

దుగ్గొండి : మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయురాలిని గుత్తికొండ రాధారాణి దంపతులను ఉద్యోగ విరమణ సందర్భంగా సర్పంచ్ చుక్క రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం భద్రమ్మ, ఉపాధ్యాయులు కృపాల్, రావుల దేవేందర్, శ్రీనివాస్, మహేంద్రనాథ్, రఘునాథ్, సుధాకర్, కిషన్, నాగరాణి, వేణుగోపాల్, వీరగోని స్వప్న తదితరులు పాల్గొన్నారు.



రాధారాణి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పేద మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



రాయపర్తి : మాట్లాడుతున్న ఏపీఎం ప్రేమ్‌రాజ్



సంగెం : మాట్లాడుతున్న ఏపీఎం సుధాకర్

రాయపర్తి : పేద మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని బ్యాంక్ లింకేజీ విభాగం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఒసుకుల ప్రేమ్‌రాజ్ తెలిపారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో 'లక్‌పత్ దీదీ' పథకంపై గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఈ పథకం కింద పేద మహిళలకు రూ.5 లక్షలు వడ్డీ లేని రుణంగా అందించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం ఆర్.కిరణ్‌కుమార్, సమాఖ్య ఉపాధ్యక్షురాలు సుజాత పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలోని శాంతి మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫామ్ ఏపీఎం సుధాకర్ మాట్లాడారు. మహిళల కోసం గేదేల పెంపకం, డైరీ, చేపలు, కూరగాయల సాగు, సోలార్, టైలర్, ఎంబ్రాయిడరీ, పండ్ల అమ్మకం, కిరాణా షాపులు, జనరల్ స్టోర్స్, తదితరాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం కిషన్, సీసీలు సురేశ్, కుమారస్వామి, ఏతియా, స్వరూపరాణి, కృష్ణమూర్తి, సుజాత, కృష్ణ, వీఓఏలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



రాయపర్తి : పెర్కవేడులో విద్యార్థులు, టీచర్లు



రాయపర్తి : సన్నూరులోని స్కూల్‌లో..

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు, సన్నూరు గ్రామాల్లోని హైస్కూళ్లలో స్వయం పరిపాలన దినోత్సవాలను గురువారం వేడుకగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు సుజన్‌తేజ, తాండ్ర ప్రభాకర్, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, శశిధర్ కుమార్, పురుషోత్తంరెడ్డి, విజయలక్ష్మి, రజిత, మధుబాబు, ఎస్.రజిత తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలోని నోట్రే డేమ్ హైస్కూల్‌లో డీఈఓగా జి.ఐశ్వర్యరాజ్, ఎంఈఓగా సాయికిరణ్, ప్రిన్సిపాల్‌గా వర్షిత, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నితీష, కరస్పాండెంట్ జ్యోతిక, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



సంగెం : నోట్రే డేమ్ స్కూల్‌లో..

క్రమశిక్షణతో చదివితే మెరుగైన ఫలితాలు

చెన్నారావుపేట : విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే మెరుగైన ఫలితాలు సాధించగలరని సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదువుకుని వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. కేవలం చదువులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జక్కుల జగదీశ్వర్, మేడి రమేశ్, బొనగాల రమేశ్, వల్ల వేణు, రాజు, గణేశ్, కొండపర్తి కృష్ణమోహన్, పొన్నం రమేష్, కందిక నవీన్, రాజు, విష్ణు, బాలరాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ప్రభుత్వ అండతోనే కులవృత్తుల మనుగడ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న భాస్కర్, నాయకులు

నర్సంపేట : ప్రభుత్వ అండతోనే కులవృత్తుల మనుగడ సాగుతుందని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కుడికాల భాస్కర్ స్పష్టం చేశారు. పట్టణంలోని మార్కండేయ కాలనీ కమిటీ బాధ్యులతో కలిసి చేనేత ఐక్యవేదిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు పేద పద్మశాలీలకు అందేలా వేదిక పోరాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు పెండెం శివానంద్, కార్యదర్శి సుభాష్, ఉపాధ్యక్షుడు ఆడెపు కొమ్మాలు, ముఖ్య సలహాదార్లు జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, సభ్యులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల బహూకరణ

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ హైసూక్‌ల్‌కు 2003-04 పదో తరగతి విద్యార్థులు గురువారం 25 కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీదేవి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించే దిశగా తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు సహకరించాలని కోరారు. అనంతరం పూర్వవిద్యార్థులను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, కవిత, సరస్వతి, రాజేందర్, జానకి, కల్యాణి, బాలాజీ, రాజు, సునీతదేవి, సుభద్ర, రహీమున్నీసా బేగం, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



కుర్చీలు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

12 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిందే



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రవి

నర్సంపేట : రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో మాదిగ కులానికి 12 శాతం రిజర్వేషన్ ఇవాల్సిందేనని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి కోరారు. మాదిగల జోడో యాత్ర పట్టణానికి గురువారం కుంది. ఈ సందర్భంగా ఆయన స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ హామీని విస్మరిస్తూ మోసపూరిత పాలన సాగిస్తోందని విమర్శించారు. ఇకనైనా 12 శాతం రిజర్వేషన్ కల్పించకుంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు తల్ల సునీల్, డివిజన్ అధ్యక్షుడు సర్మెట యాదగిరి, ఉపాధ్యక్షుడు మొలుగూరి స్వామి, పట్టణ అధ్యక్షుడు తడుగుల విజయ్ పాల్గొన్నారు.